క్లుప్తంగా

తెలుగు భాష మాధుర్యాన్ని ఆస్వాదించాలి



పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తున్న వేంకట సత్య నరసింహశాస్త్రి, గానకళ సంపాదకుడు వెంకటరావు

బోట్‌క్లబ్: తెలుగు భాష మాధుర్యాన్ని పిల్లలు ఆస్వాదించాలని ఆస్వాదన సాహితీ సమితి వ్యవస్థాపకుడు గొట్టుముక్కల వేంకట సత్య నరసింహశాస్త్రి అన్నారు. సంస్కార భారతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో విశ్వనాథ సత్యనారాయణ జయంతి సందర్భంగా ఆయన రచించిన ఆంధ్ర పశస్తి కావ్యంలోని పద్యపఠనం పోటీలను విద్యుత్ నగర్‌లోని ఒక కల్యాణమండపంలో ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలకు నరసింహశాస్త్రి, గానకళ సంపాదకులు మునుగంటి వెంకటరావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. సంస్కార భారతి కాకినాడ జిల్లా అధ్యక్షులు ఆకొండి శ్రీనివాస రాజారావు ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలో వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలు ఈనెల 10వ తారీకున జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. ఈ సందర్భంగా సంస్కార భారతి ఆధ్వర్యంలో పండితులను సత్కరించారు.

ఉపాధ్యాయ దంపతులకు ఎంపవర్ వాయిస్ పురస్కారం

బాలాజీచెరువు: వివిధ దేశాల ప్రతినిధులతో విద్యా సంబంధమైన అంశాలపై ఆన్‌లైన్ చర్చా గోష్ఠి 'ఏ వాక్‌త్రూ ఎడ్యుకేషన్' సంస్థ నిర్వహిస్తోంది. ఈ గోష్ఠిలో నైజీరియా, సౌత్ ఆఫ్రికా, బ్రెజిల్, కెనడా, యూఎస్, మెక్సికో, టాంజినియా వంటి దేశాలు కొవిడ్‌కు ముందు కొవిడ్ తరువాత విద్యావ్యవస్థలో వచ్చిన మార్పులు, ఉపాధ్యాయులు చేపట్టాల్సిన నూతన అంశాలపై చర్చించారు. ఈ గోష్ఠిలో భారతదేశం నుంచి ఎనిమిది మంది ఉపాధ్యాయులు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఇద్దరు మాత్రమే పాల్గొని ఎంపవరింగ్ వాయిస్ ఇన్ ఎడ్యుకేషన్-25 అవార్డు సాధించారు. ఉపాధ్యాయులు ఉప్పాడ కొత్తపల్లి బాలుర పాఠశాల ఇంగ్లిష్ ఉపాధ్యాయిని యాళ్ల పద్మజ, మూలపేట ప్లస్ టూ స్కూల్ ఉపాధ్యాయుడు నల్లం అచ్యుతరామచంద్రమూర్తిలు ఎంపికయ్యారు. భార్యభర్తలు ఇద్దరూ అవార్డు సాధించడంపై ఉపాధ్యాయ సంఘాలు అభినందించారు.

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు

కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజనల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్ఎంవో	98499 03871
ఆర్ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004
పోలీస్ అవుట్‌పోస్ట్	83329 57924
అత్యవసర విభాగం	0884 2302021
బ్లడ్ బ్యాంక్	0884 2302009
మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ)	0884 2302018

కరప మండల అధికారుల ఫోన్‌నంబర్లు

ఎంపీడీఓ	9346790319
తహసీల్దార్	9849903908
ఈఓ పీఆర్ ఆర్డీ	9849352293
మండల ఇంజనీరింగ్ అధికారి	8886865417
మండల వ్యవసాయాధికారి	8331056589
ఎంఈఓ-1	8008293994
ఎంఈఓ-2	8919940656
హౌసింగ్ ఏఈఈ	7093930450
ఉపాధిపథకం ఏపీఓ	7093998259
వెలుగు ఏపీఎం	9959989273
ఎలక్ట్రికల్ ఏఈ	9440812638
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	9603007219
ఇరిగేషన్ ఏఈఈ	9704651826
డ్రెయినేజీశాఖ ఏఈఈ	9963744219
ఆర్అండ్‌బి ఏఈఈ	9440818530
కరప పీహెచ్‌సీ డాక్టర్	8096940176
వేళంగి పీహెచ్‌సీ డాక్టర్	9962553545
పశుసంవర్ధకశాఖ ఏడీపీ	9490047668
నడకుదురు వెటర్నరీడాక్టర్	9652547579
వేళంగి వెటర్నరీ డాక్టర్	8332973558
అరట్లకట్ట వెటర్నరీ డాక్టర్	9494671642
ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్	9704512131
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	9492600313

పట్టించుకోలేక ప్రాణం తీస్తున్నారు!

మనుషులకు ఏదైనా శస్త్రచికిత్స జరిగితే ఆ గాయం పూర్తిగా మానడానికి కనీసం వారం పది రోజులు పడుతుంది. పలు సందర్భాలలో డ్రెస్సింగ్ సమయంలో కేకలు అరుపులతో గదులు దద్దరిల్లిపోతుంటాయి. అలాంటిది మూగజీవులు తమ బాధను ఎలా తట్టుకుంటున్నాయో ఏమో. కుక్కల నియంత్రణ పేరుతో కార్పొరేషన్ సిబ్బంది పలు మూగజీవులను పట్టుకుని శస్త్రచికిత్సలకు పంపుతున్నారు. అక్కడి వైద్య సిబ్బంది వాటికి శస్త్రచికిత్స చేసి గాయం మానే వరకు పర్యవేక్షించాల్సి ఉంటుంది. కానీ సిబ్బంది లేమి వల్ల వాటిని రెండు రోజుల్లోనే వదిలేస్తున్నారు. దీంతో అవి ఇతర కుక్కలతో గొడవ పడడం వల్లో.. గాలికీ ధూళికీ తిరిగి ఎక్కడపడితే అక్కడ పడుకోవడం వల్లో ఆ శస్త్రచికిత్స గాయాలు వికటించి స్వల్ప వ్యవధిలోనే చనిపోతున్నాయి. దీనిపై జంతు ప్రేమికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ మూగజీవాల శస్త్రచికిత్సల అనంతరం తీసుకోవలసిన చర్యలపై శ్రద్ధ చూపాలని కోరుతున్నారు.

- కుక్కల నియంత్రణకు శస్త్ర చికిత్సలు
- రెండు రోజుల్లోనే వదిలేస్తుండడంతో ఆరోగ్యం పాడై మృత్యువాత
- ఆవేదన వ్యక్తం చేస్తున్న జంతు ప్రేమికులు



శస్త్రచికిత్సల కోసం వీధి కుక్కలను పట్టుకుంటున్న నగరపాలక సంస్థ సిబ్బంది

బోట్‌క్లబ్: వీధుల్లో రోజురోజుకూ పెరుగుతున్న కుక్కల నియంత్రణకు కార్పొరేషన్ చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా నగరంలోని కుక్కలను పట్టుకుని వాటికి కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేస్తున్నారు. అనంతరం వీటిని రెండు రోజుల్లోనే వదిలేస్తుండడంతో అవి చాలా వరకూ చనిపోతున్నాయని జంతు ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శస్త్రచికిత్సల అనంతరం పర్యవేక్షణ లేకపోవడంతో అవి చనిపోతున్నాయన్నది వారి వాదన. నగరంలో నిత్యం వీధి కుక్కలను పట్టుకుని ఏబీసీ (యానిమెల్ బర్త్ కంట్రోల్) శస్త్రచికిత్స, ఎవరినైనా కరిస్తే వారికి ర్యాబిస్ సోకకుండా ఏఆర్వీ వ్యాక్సిన్లు వేస్తున్నారు. కార్పొరేషన్ ఒక్కొక్క కుక్క శస్త్రచికిత్సకు రూ.1300 చెల్లిస్తుంది. ఆపరేషన్ అనంతరం వీటికి మందులు, ఆహారం పెట్టేందుకు కార్పొరేషన్ ప్రైవేటు ఏజెన్సీకి ఆ మొత్తాన్ని చెల్లిస్తుంది. డబ్బులు భారీగా తీసుకొంటున్న ఏజెన్సీ అధికారులు మాత్రం వీటికి సరైన తిండి పెట్టకుండా, ఆపరేషన్లు సక్రమంగా చేయకుండా వదిలేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఆపరేషన్ లెక్కల్లో తేడాలు కూడా ఉంటున్నాయని, ఇక్కడ రికార్డులు సక్రమంగా లేవన్న వాదనలు వినిపిస్తున్నాయి.



కుక్కలకు శస్త్రచికిత్సలు చేస్తున్న వైద్యులు

వికటిస్తున్న శస్త్రచికిత్సలు

గత జనవరి నెల నుంచి ఇక్కడ శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నారు. అవి వికటించడంతో కుక్కలు చనిపోతున్నాయి. నగరంలోని ముత్తా నగర్‌లో గోలీలపేట శ్మశానం వద్ద ఉన్న ఆపరేషన్ థియేటర్‌లో నిత్యం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 వరకూ శస్త్రచికిత్సలు చేస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ 2,870 వరకూ శస్త్రచికిత్సలు జరగగా అధికారిక లెక్కల ప్రకారం కేవలం 4 మాత్రమే చనిపోయాయని చెబుతున్నారు.

నిబంధనలు ప్రకారం శస్త్రచికిత్స చేసిన తర్వాత ఐదు రోజుల పాటు వాటికి మందులు వేసి, ఆహారం కూడా పెట్టాల్సి ఉంది. కానీ కేవలం రెండు రోజుల్లో బయటకు వదిలివేయడంతో వాటి ఆరోగ్యం పాడై చాలా వరకూ చనిపోతున్నాయని జంతు ప్రేమికులు అంటున్నారు.

నిబంధనల ప్రకారమే..



ఇక్కడ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే శస్త్రచికిత్సలు చేస్తున్నారు. ప్రభుత్వమే ప్రైవేటు ఏజెన్సీకి ఈ పనులు అప్పగించింది. కాకినాడ కార్పొరేషన్‌కు కేవలం కుక్కలను పట్టుకుని అప్పగించడం వరకే బాధ్యత. జంతు ప్రేమికులు చెప్పిన విధంగా ఇక్కడ కుక్కలు ఎక్కువగా చనిపోతున్నాయని చెప్పడంలో వాస్తవం లేదు.

పృథ్వీచరణ్,
నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి

జిల్లా పేరు మార్పు విషయంలో తొందరొద్దు

బోట్‌క్లబ్: కాకినాడ జిల్లా పేరు విషయంలో తొందరపాటు నిర్ణయాలు వద్దని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని రోజులుగా జిల్లాకు మల్లాడి సత్య లింగ నాయకర్ పేరును పెట్టాలని వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయని దీనిని సీపీఐ స్వాగతిస్తోందన్నారు. అదే సమయంలో ఒక జిల్లాకు ఒక పేరు పెట్టాలంటే దానిపై రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసి ప్రజల్లో సమగ్ర చర్చ జరిపి, ప్రజాభిప్రాయ సేకరణ జరగాలన్నారు. జిల్లాకు పేరు విషయంలో హడావిడిగా నిర్ణయాలు వద్దని ఆయన ప్రభుత్వానికి సూచించారు. కాకినాడ చరిత్రలో సత్యలింగ నాయకర్ సేవలు, విద్యాదానం మరువలేనివని, ఆయన చేసిన దానం తరతరాలకు గుర్తుంటుందని కొనియాడారు. అదే క్రమంలో పిఠాపురం మహారాజు పెద్ద ఎత్తున దానం చేశారని. ఈ జిల్లాలో ప్రజా అవసరాల కోసం స్థలాలు ఇచ్చారన్నారు. కాకినాడ చరిత్రలో దేశం కోసం ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసిన స్వాతంత్ర సమరయోధులు మద్దూరి అన్నపూర్ణయ్య , బులుసు సాంబమూర్తి, దుర్గాబాయి దేశ్‌ముఖ్, బ్రహ్మర్షి రఘుపతి వెంకటరత్నం నాయుడు, సీవీకే రావు పీఎస్ శర్మ లాంటి త్యాగ మూర్తులు కాకినాడ కేంద్రంగా చేసుకొని స్వాతంత్ర పోరాటంలో ముందు వరుసలో ఉన్నారన్నారు.

ఇండోర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): స్థానిక బోట్‌క్లబ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లైబ్రరీలో వయోవృద్ధులకు అవసరమైన ఇండోర్ స్పోర్ట్స్ కిట్లను ఆదివారం అందజేశారు. సానా సతీష్‌బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ ఈ మేరకు రూ.15 వేల విలువైన పరికరాలను వాకర్ల సంఘం అధ్యక్షుడు అడబాల రత్నప్రసాద్‌కు అందజేశారు. అసోసియేషన్ సభ్యులు సూర్యనారాయణ, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

అన్యాయాన్ని సహించం



జయలక్ష్మి సొసైటీ బాధితుల సంఘ సమావేశంలో మాట్లాడుతున్న ఆకెళ్ల సుబ్బారావు



సమావేశానికి హాజరైన సొసైటీ బాధితులు

జయలక్ష్మి సొసైటీ బాధితుల హెచ్చరిక

కాకినాడ రూరల్: జయలక్ష్మి ఎంఏఎం సొసైటీలో సొమ్ములు డిపాజిట్ చేసిన బాధితులకు న్యాయం చేయాలని, అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని బాధితుల సంఘం హెచ్చరించింది. సొసైటీ డిపాజిటర్ల బాధితుల సంఘం కార్యదర్శి పిల్లి గణేష్ అధ్యక్షతన చల్లా కమ్యూనిటీ హాలులో ఆదివారం సమావేశం నిర్వహించారు. సుమారు మూడేళ్లుగా జయలక్ష్మి సొసైటీ బాధితులకు న్యాయం జరగలేదని, కొత్త పాలకవర్గం స్వప్రయోజనాలకు పాల్పడుతూ బాధితులకు అన్యాయం చేస్తోందని సభ్యులు ఆరోపించారు. పాలకవర్గానికి పారదర్శకత లోపించిందని, ఖర్చులు విపరీతంగా చేస్తూ సొమ్ములు దుర్వినియోగం చేయడంతో పాటు సొమ్ములు ఎగ్గొట్టిన నిందితులపై చర్యలకు మెతకగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. సుమారు రూ.3.7 కోట్లు ఆర్థిక అవకతవలు జరిగాయని ఆరోపించారు. దీనిపై డీసీఓ, జిల్లా కలెక్టరుకు బాధితుల సంఘం తరఫున విచారణ కోరామని, అవిశ్వాస తీర్మానం గత సమావేశంలోనే పెట్టామని పేర్కొన్నారు. ప్రస్తుత బోర్డుపై ఆరోపణలు ఉన్నందున మార్పులు తీసుకురావాలని, ప్రస్తుత చైర్మన్‌కు బాధితుల సంఘం ఇచ్చిన రూ.1లక్ష చెక్కు వడ్డీతో రాబట్టాలని, అవరమైతే సివిల్, క్రిమినల్ కేసులు పెట్టాలని తీర్మానం చేశారు. సమావేశంలో టీవీడీఎస్‌వీపీ రావు, ఎస్‌వీవీ రెడ్డి, ఆకెళ్ల సుబ్రహ్మణ్యం, రవికుమార్, రాజగోపాల్, బదరీనారాయణ, వీఎస్‌వీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు క్షీరాభిషేకం

తాళ్లరేవు: భాద్రపద పౌర్ణమి పర్వదినం సందర్భంగా పి.మల్లవరం గ్రామదేవత ముత్యాలమ్మ అమ్మవారికి ఆదివారం క్షీరాభిషేకం నిర్వహించారు. అమ్మవారికి ధూళిపూడి సుబ్బారావు, పద్మావతి దంపతులతో అమ్మవారికి క్షీరాభిషేకం, ప్రత్యేక కుంకుమపూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉంగరాల బూరిబాబు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

భారీ అన్నదానం

తాళ్లరేవు: గణపతి నవరాత్ర మహోత్సవాలు ఘనంగా ముగిసిన నేపథ్యంలో ఉప్పంగలలో ఆదివారం భారీ అన్నదానం నిర్వహించారు. స్థానిక రామాలయం వద్ద ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ శాకా శంకరుడు ప్రారంభించారు. 11 ఏళ్లుగా వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు వెయ్యి మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో లచ్చిపాలెం సొసైటీ మాజీ అధ్యక్షుడు దవులూరి శ్రీరామ్మూర్తి, వీరబాబు ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

లడ్డూ అధరహో



గణపతి లడ్డూను రూ.1.60 లక్షలకు దక్కించుకున్న పంజాబీ ధాబా ప్రతినిధులు

తాళ్లరేవు: సుంకరపాలెం బైపాస్ జంక్షన్‌లోని లక్ష్మీ గణపతి వరసిద్ధి వినాయక వర్తక సంఘం లడ్డూ రూ.1.60 లక్షల ధర పలికింది. వర్తక సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్ర మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన లడ్డూ పాటలో స్థానిక మాగాపు కాంప్లెక్స్‌లోని పంజాబీ ధాబా అధినేత బిజయ్‌కుమార్ సాహూ రూ.1.60 లక్షలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో లక్ష్మీ గణపతి వరసిద్ధి వినాయక వర్తక సంఘం అధ్యక్షుడు పొగాకు వాసు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి క్రమ శిక్షణ అవసరం

ప్రకృతి వైద్యుడు మంతెన సత్యనారాయణ రాజు



సర్పవరంలో ప్రకృతి వైద్యంపై సదస్సును ప్రారంభిస్తున్న మంతెన సత్యనారాయణ రాజు

కాకినాడ రూరల్: ఆరోగ్యానికి క్రమ శిక్షణ అవసరమని, ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని ప్రకృతి వైద్యుడు మంతెన సత్యనారాయణ రాజు పేర్కొన్నారు. సర్పవరం ఆటోనగర్‌లో డీజీబీ ఫంక్షన్ హాలులో ఆదివారం సాయంత్రం బ్రహ్మకుమారీస్ కాకినాడ సర్పవరం జంక్షన్ వద్ద ఆశ్రమ ఇన్‌చార్జి రజనీ దీదీ ఆధ్వర్యంలో ఆర్యోగ సూత్రాలపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులు మంతెన సత్యనారాయణ రాజు, కేఎస్‌పీఎల్ సీఈఓ మురళీధర్, సోము దుర్గాప్రసాద్, వినియోగదారుల కోర్టు సభ్యురాలు సుశీ తదితరులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధిక సంఖ్యలో హాజరైన బ్రహ్మకుమారీలు, తదితరులకు సుమారు రెండు గంటల పాటు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. మందులు లేకుండా సహజ విధానాలు ద్వారా వ్యాధులను నయం చేసుకోచ్చన్నారు. సహజ ఆహారం, సహజ జీవన విధానంపై సూచనలిచ్చారు. ఆధ్యాత్మికత మరియు ఆరోగ్యానికి ఉన్న అనుసంధానం గురించి తెలియజేశారు.

ఉచిత వైద్య శిబిరం



ఇంజరంలో పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న వెంకటరావు దంపతులు

తాళ్లరేవు: ఇంజరంలో కుమార్తె జ్ఞాపకార్థం కాకరపర్తి వెంకటరావు, పూర్ణిమ దంపతుల నేతృత్వంలో కేవీఆర్ అంజలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. స్థానిక ప్రాథమిక పాఠశాలలో కాకినాడ ట్రస్ట్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.ఎస్‌సీహెచ్‌ఎస్ రామకృష్ణ ప్రారంభించారు. ఆస్పత్రి వైద్యులు ఎం.ఫణిరమణ భూషణ్, డా.సానా ప్రవీణ్, బి.దుర్గా పవన్ కుమార్‌లు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుగరు, బీపీ, ఈసీజీ, గుండె స్కానింగ్ తదితర సేవలను ఉచితంగా అందజేశారు. అనంతరం గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం పాటుపడే పది మంది పారిశుధ్య కార్మికులను వెంకట్రావు దంపతులు దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. వెంకటరావు మాట్లాడుతూ తమ ఏకైక కుమార్తె దివంగత అంజలి పుట్టినరోజును పురస్కరించుకుని ఏటా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెంకట్రావు దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముద్దన వెంకట శివరామ ప్రసాద్, మాజీ సర్పంచ్ ఆకెళ్ల సుబ్బారావు, ట్రస్ట్ ఆస్పత్రి హెచ్ఆర్ మేనేజర్ ఓఆర్ ప్రసాద్, నాయకులు ఆకెళ్ల నాగేశ్వరరావు, వేగేశ్న భాస్కరరాజు, దుడ్డు సూర్యనారాయణమూర్తి, ద్విభాష్యం నగేష్‌బాబు, చేదూరి అరవింద్, కేసాప్రగడ కృష్ణమూర్తి, వీరపండు, బాబీశర్మ, రామకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎంపీడీఓలకు నెలరోజుల శిక్షణ

సామర్లకోట: స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రంలో పదోన్నతి పొందిన ఎంపీడీఓలకు రెండో బ్యాచ్ శిక్షణ సోమవారం ప్రారంభం అవుతుందని ఈటీసీ సీనియర్ ఫ్యాకల్టీ ఎ.రవిశంకర్ తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతా రామరాజు, కాకినాడ, తూర్పు గోదావరి, అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లా లో పదోన్నతి పొందిన ఎంపీడీఓలకు సోమవారం నుంచి అక్టోబరు ఏడో తేదీ వరకు నెల రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థపై గ్రామ స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలో ఎంపీడీఓల విధులు, బాధ్యతలపై శిక్షణ ఇస్తున్నారు. మొదటి బ్యాచ్‌లో 40 మంది ఎంపీడీఓలకు శిక్షణ ఉంటుంది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఈటీసీ ప్రిన్సిపాల్ కేఎస్‌వీ ప్రసాదరావు ప్రారంభిస్తారని, శిక్షణా కేంద్రం ఫ్యాకల్టీలతో పాటు, గెస్టు ఫ్యాకల్టీలతో శిక్షణ ఉంటుందన్నారు. ఒక రోజు ఫీల్డు విజిట్ ఉంటుందని తెలిపారు.

వనదుర్గ అమ్మవారికి ప్రత్యంగిర హోమం

అన్నవరం: పౌర్ణమి సందర్భంగా ఆదివారం రత్నగిరిపై వనదుర్గ అమ్మవారికి ప్రత్యంగిర హోమం నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటలకు పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హోమం ప్రారంభించారు. 11 గంటలకు హోమగుండంలో హోమద్రవ్యాలు సమర్పించి పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. దేవస్థానం ఈఓ వీర్ల సుబ్బారావు దంపతులతో పాటు 30 మంది భక్తులు రూ.750 చొప్పున టిక్కెట్లు కొనుగోలు చేసి హోమంలో పాల్గొన్నారు. దేవస్థానానికి రూ.22,500 ఆదాయం సమకూరింది.

ముగిసిన నిమజ్జనాలు



సూర్యారావుపేట బీచ్‌లో నిమజ్జనోత్సవ సందడి

కాకినాడ రూరల్: వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఆదివారంతో నిమజ్జనాలు ఘనంగా ముగిశాయి. కాకినాడ సాగర తీరాన మండల పరిధిలోని సూర్యారావుపేట బీచ్‌లో శనివారం ఉదయం నుంచి ఆదివారం సాయంత్రం వరకు సుమారు 500 వరకు విగ్రహాలను భక్తులు నిమజ్జనాలు చేశారు. కాకినాడ నగరం, రూరల్ మండంతో పాటు పరిసర గ్రామాల నుంచి వినాయక విగ్రహాలను లారీలు, ట్రాక్టర్లు, ఆటోలపై ఊరేగిస్తూ నిమజ్జనాలు చేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. మండల పరిషత్ ఎంపీడీఓ సతీష్, డిప్యూటీ ఎంపీడీఓ సీతారామాంజనేయులు, సూర్యారావుపేట పంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవి తదితరులు పారిశుధ్య పనులు చేపట్టారు. శనివారం నిమజ్జనం చేసిన విగ్రహాలు ఒడ్డుకు కొట్టుకురావడంతో వాటి తొలగించి గొయ్యి తీసి నేలలో పూడ్చిపెట్టారు. తిమ్మాపురం ఎస్సై గణేష్ కుమార్, సిబ్బంది, రూరల్ సర్కిల్ పోలీసులు, మెరైన్ పోలీసులు, ప్రత్యేక పోలీసులు నిమజ్జనం సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూశారు.



బీచ్‌లో పరిశుభ్రత చర్యలు చేపట్టిన అధికారులు

అరుణాచల క్షేత్రాన్ని సందర్శించిన విజయానంద స్వామీజీ




భక్తులతో మాట్లాడుతున్న స్వామీజీ

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని రాచపల్లిలో కొలువైన అపిత కుచాంబ సమేత అరుణాచలేశ్వరస్వామి దేవస్థానాన్ని అవధూత దత్తపీఠ ఉత్తరాధిపతి దత్తవిజయానంద తీర్థ స్వామీజీ సందర్శించారు. ఆదివారం ఉదయం అరుణాచలక్షేత్రానికి వచ్చిన స్వామిజీకి ఆలయ వ్యవస్థాపకులు స్వామి రామానంద, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అరుణాచలేశ్వరస్వామిని దత్తస్వామీజీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అపిత కుచాంబ అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా విజయానంద స్వామిజీ భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషణ చేశారు. అరుణాచల క్షేత్రం మహా పుణ్యక్షేత్రమన్నారు. తమిళనాడులోని అరుణాచలేశ్వరస్వామి ఆలయాన్ని పోలి ఉన్న ఈ దేవస్థానం మహిమాన్విత దేవస్థానంగా బాసిల్లుతోందని తెలిపారు. పౌర్ణమి పర్వదినాన్ని పుస్కరించుకొని అపిత కుచాంబ అమ్మవారికి భక్తులు కుంకుమార్చనలు, లలిత సహస్రనామ పారాయణలు నిర్వహించారు. కాలభైరవ విగ్రహానికి ఆలయ అర్చకులు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు స్వామి రామానంద, ఎల్.తాతాజీ, దేవి తదితరులు పాల్గొన్నారు.

సౌరశక్తిపై ఆసక్తి

- సోలార్‌కు పెరుగుతున్న డిమాండ్
- సబ్సిడీతో ప్రోత్సహిస్తున్న కేంద్రం
- ఆదర్శంగా ఎంపీడీఓ కార్యాలయం



వేట్లపాలెంలో పీహెచ్‌సీ భవనంపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానళ్లు

సామర్లకోట: విద్యుత్ వినియోగం ఎక్కువైంది. అన్ని గృహోపకరణాలు విద్యుత్‌తో పనిచేస్తుండడంతో సోలార్ పవర్‌కు డిమాండ్ పెరిగింది. దీంతో ప్రతి ఒక్కరూ సోలార్ వ్యవస్థపై ఆసక్తి చూపుతున్నారు. బొగ్గు కొరత ఏర్పడంతో విద్యుదుత్పత్తి సామర్థ్యం తగ్గిపోయే ప్రమాదం ఎదురయ్యే పరిస్థితి ఉండడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. సోలార్ విద్యుత్ కారణంగా పర్యావరణ పరిరక్షణకు అవకాశం ఉంటుందని అధికారులు చెపుతున్నారు. దీనిలో భాగంగా సూర్యుని ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసకునేలా వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన లబ్ధిదారులు సోలార్ పవర్‌కు కావలసిన పెట్టుబడి పెట్టుకొనే అవకాశం లేదని, దీని వల్ల 200 యూనిట్ల లోపు విద్యుత్తును ఉపయోగించుకునే వారికి ఉచితంగా సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు ఇప్పటికే సర్వే పూర్తి చేశారు. భవనాలు ఉన్న వారి శ్లాబ్ పైభాగంలోను, పాకలు, పెంకుటిళ్లు ఉన్న వారి ఖాళీ స్థలంలోను సోలార్ ఏర్పాట్లకు రంగం సిద్ధం చేశారు. సోలార్ ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం లేని వారి కోసం ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆ ప్రదేశంలో సోలార్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేసి దాని ద్వారా విద్యుత్ అందజేయడానికి జోరుగా ఏర్పాట్లు చేస్తున్నారు. సోలార్ పవర్ ఏర్పాటు చేసుకుని వారి అవసరాలకు మించి ఉత్పత్తి అయిన విద్యుత్‌ను ఏపీ ఈపీడీసీఎల్ సంస్థ తీసుకొని యూనిట్‌కు కొంత మొత్తాన్ని చెల్లిస్తోంది.

త్రీ కేవీ వరకు సబ్సిడీపై..

ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారికి ఏపీఈడీసీఎల్ ద్వారా సోలార్ సబ్సిడీపై అందజేస్తున్నారు. ఈ మేరకు వన్ కిలోవాట్‌కు రూ.30 వేలు, 2 కేవీకి రూ.60 వేలు, త్రీ కేవీకి రూ.78 వేల వరకు సబ్సిడీపై సోలార్ ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్‌ను ఏర్పాటు చేశారు. సుమారు 15 ఏళ్ల క్రితం అప్పటి ఎంపీడీఓగా ఉన్న అడపా వెంకటలక్ష్మి (ప్రస్తుత డ్వామా పీడీ) సామర్లకోట మండల పరిషత్ కార్యాలయంలో సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసి అప్పట్లో జిల్లాకు ఆదర్శంగా నిలిచారు. వేట్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నారు. నెడ్ క్యాప్, గెయిల్ సంస్థలు సంయుక్తంగా సోలార్‌ను ఏర్పాటు చేయగా దీనిని నుంచి నెలకు 600 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఆస్పత్రికి కేవలం 400 యూనిట్లు మాత్రమే అవసరం కాగా మిగిలిన 200 యూనిట్లు ట్రాన్స్‌కోకు విక్రయించడం ద్వారా ఆదాయం పొందుతున్నారు.

సబ్సిడీ ఇస్తున్నాం



సోలార్ ఏర్పాటు చేసుకున్న లబ్ధిదారు తాను వినియోగించుకోగా మిగిలిన అదనపు యూనిట్లను ట్రాన్స్‌కో కొనుగోలు చేస్తోంది. యూనిట్‌కు రూ.1.20 పైసలు చొప్పున లబ్ధిదారుడికి చెల్లించాలి. నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల సర్వే పూర్తి చేశారు. వారి అంగీకారంతో సోలార్ ఉచితంగా ఏర్పాటు చేస్తాం. దీనికి సంబంధించి టెండర్లు పిలిచాం. ఇతరులకు 1 కేవీకి రూ.70 వేలు ఖర్చు అవుతూ ఉండగా రూ.30 సబ్సిడీగాను, 2 కేవీకి రూ.1.40 లక్షలు ఖర్చు కాగా రూ.60 వేలు సబ్సిడీగాను, 3 కేవీకి రూ.2 లక్షలు ఖర్చు అవుతూ ఉండగా రూ.78 వేలు సబ్సిడీ ఇస్తున్నాం. నియోజవర్గ పరిధిలో ఇప్పటి వరకు 600 దరఖాస్తులు వచ్చాయి.

– కిరణ్, ట్రాన్స్‌కో ఏడీఈ, సామర్లకోట